www.velthuru.com RNI TEL TEL/ 2019 / 78609

సోమవారం

# వెలుతురు

రంగారెడ్డి। 08, ఏప్రిల్ 2024

తెలుగు దిన పత్రిక

సంపుటి: 5 సంచిక: 319, పేజీలు: 12, వెల: రూ.5/-



## అనారోగ్యానికి గురైన కాంగ్రెస్ సీనియర్ నాయకుడుని పరామర్శించిన కాట శ్రీనివాస్ గౌడ్

**అమీన్ పూర్ వెలుతురు ఏప్రిల్ 07:** అమీన్ పూర్ మున్సిపాలిటీ అమీన్ పూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గౌస్ అనారోగ్యానికి గురైన విషయం తెలుసు కొని వారి నివాసానికి వెళ్లి పరామర్శించి ధైర్యం కోల్పోవద్దని, అండగా ఉంటానని చెప్పిన పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్



### ఎస్ బి ఆర్గనిక్స్‌తో ఐఎన్‌టియుసి ఫెడరేషన్

# అలుపెరుగని పోరాటం

- దిగివచ్చిన యాజమాన్యం మృతులకు 41లక్షల ఆర్థిక సాయం...
- కంపెనీపై వత్తిడి తీసుకు వచ్చిన ఐ ఎన్ టి యు సి సుదర్శన్
- 24 గంటలు తిండితినకుండా కార్మికులకు బాసటగా నిలిచిన ఫెడరేషన్
- బాధితుల పక్షాన నిలబడిన ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మ్యాతరి సుదర్శన్
- పోలీస్‌లతో కట్టడి చేసిన యాజమాన్యం
- మృత దేహాలు చూపాలని వాగ్వాదానికి దిగిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్
- పోలీసుల తోపులాటలో రాష్ట్ర మాజీ అధ్యక్షులు సాయి బాబా, మేరావత్ లక్ష్మణ్, రాజు యాదవ్
- జస్టిస్ జరగాలని పెద్ద ఎత్తున నిరసన సెగ...
- ఎట్టకేలకు దిగివచ్చిన యాజమాన్యం

**సంగారెడ్డి జిల్లా వెలుతురు దినపత్రిక ఏప్రిల్ 07:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం చందాపూర్ గ్రామం శివారులో గల ఎస్ డి ఆర్గానిక్స్ లిమిటెడ్ కంపెనీలో జరిగిన రియాక్టర్ పేలుడు అత్యంత ఘోర ప్రమాదంలో దాదాపు ఆరుగురు కార్మికులు మృతి చెందారు. నిన్న సాయంత్రం జరిగిన ఈ పేలుడు దాటికి చుట్టూ అనేక ఇల్లులు ధ్వంసం అయ్యాయి. మృతి చెందిన వ్యక్తుల దేహాలు చెల్లా చెదరుగా పడ్డాయి. విషయం తెలిసిన ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మ్యాతరి సుదర్శన్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ సంఘటన స్థలానికి చేరుకొని క్షత గాత్రులకు సహాయక చర్యలు చేపట్టారు. అత్యంత భయానక పరిస్థితిలో ఉన్న మృతదేహాలను చూడటానికే భయపడుతున్న పరిస్థితిలో ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్ చొరవతో అక్కడి పరిస్థితిపై యాజమాన్యంతో బాధితులకు న్యాయం చేసేవరకు ఇక్కడి నుండి కదిలేది లేదని పెద్ద ఎత్తున ఆందోళనకు దిగటంతో 24 గంటల తరువాత దిగి వచ్చిన యాజమాన్యం బాధితుల కుటుంబాలకు నలభై లక్షల ఎక్స్‌గ్రేసియా ప్రకటించారు. వెంటనే దహన కార్యక్రమాలకు ఒక లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ 24 గంటలు తిండి తినకుండా కార్మికులకు బాసటగా నిలిచిన ఫెడరేషన్ బాధితుల పక్షాన నిలబడిన ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మ్యాతరి సుదర్శన్ మృతుల కుటుంబ సభ్యులతో కలిసి 24గంటల అలుపెరుగనిపోరాటం చేసి పోలీస్ లతో కట్టడి చేసినప్పటికీ, ఎస్ బి ఆర్గానిక్స్ యాజమాన్యంపై మృత దేహాలను చూపాలని వాగ్వాదానికి దిగడంతో ఇరువురు మధ్య కొంత తోపులాట జరిగింది. ఈ తోపులటలో రాష్ట్ర మాజీ అధ్యక్షులు సాయి బాబా, మేరావత్ లక్ష్మణ్, రాజు యాదవ్ జస్టిస్ జరగాలని పెద్ద ఎత్తున నిరసన సెగ చేపట్టారు. ఎట్టకేలకు దిగివచ్చిన యాజమాన్యం 41లక్షలతో సరిపెట్టినది. ఏ కార్మికుడికి అన్యాయం జరిగిన ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ కార్మికుల పక్షాన ఉంటుందని కావున కార్మికులు ఐక్యతతో మెలగాలని అన్నారు.

### కాంగ్రెస్, బీఆర్ఎస్ చేసిన మోసాలను

# ఇంటింటికీ తీసుకెళ్లండి

- 6 గ్యారంటీలపై కాంగ్రెస్ చేస్తున్న జిమ్మిక్కులను వివరించండి
- ప్రతి ఓటర్ ను కనీసం ఐదు సార్లు కలిసి బీజేపీకి ఓటేయించండి
- నేతన్నలకు మద్దతుగా 10న సిరిసిల్లలో జరిగే "దీక్ష"ను విజయవంతం చేయండి
- కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ నేతల భేటీలో బండి సంజయ్ కుమార్ పిలుపు
- మే 1నుండి 5 వరకు 100 స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లు
- యువ ఓటర్లు, వృద్దులతో ప్రత్యేక సమావేశాలు
- సీనియర్ నేతలతో భేటీలకు బీజేపీ ప్లాన్



**కరీంనగర్, వెలుతురు ఏప్రిల్ 07:** గత పదేళ్లలో బీఆర్ఎస్ తోపాటు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హామీల పేరుతో చేస్తున్న మోసాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ బీజేపీ నాయకులకు పిలుపునిచ్చారు. అందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల పేరుతో ఇచ్చిన హామీలేవీ అమలు కాలేదని, అయినప్పటికీ అమలు జరిగినట్లుగా ప్రచారం చేసుకుంటోందని విమర్శించారు. ఈ విషయంపై వాస్తవాలు చెబుతూ రూపొందించిన కరపత్రాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని కోరారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం చేసిన కార్యక్రమాలతోపాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజా సమస్యలపై బీజేపీ చేసిన పోరాటాలపై రూపొందించిన కరపత్రాలను సైతం ఇంటింటికీ చేరవేయాలని సూచించారు. రాష్ట్రంలో నేతన్నల పరిస్థితి దుర్భరంగా మారిందని, కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకులు చేసిన మోసాలవల్ల గత 4 నెలలుగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ మూతపడిందని, నేతన్నలు రోడ్డున పడ్డారని మండిపడ్డారు. పాలకుల మోసాలను ఎండగట్టడంతోపాటు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి నేతన్నలకు ఆదుకోవాలనే ఉద్దేశంతో ఈనెల 10న సిరిసిల్లలో ఉదయం 10 నుండి ఒంటి గంట వరకు 'దీక్ష' చేయబోతున్నట్లు చెప్పారు. ఈ దీక్షకు ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని తెలిపారు. ఆదివారం రోజున కరీంనగర్ లోని శుభమంగళ కన్వెన్షన్ లో జరిగిన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ నేతల సమావేశానికి బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ తోపాటు బీజేపీ పార్లమెంట్ ఎన్నికల రాష్ట్ర ఇంఛార్జీ అభయ్ పాటిల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు జి.ప్రేమేందర్ రెడ్డి, దుగ్యాల ప్రదీప్ కుమార్, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, ప్రతాప రామక్రిష్ణ, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, రాష్ట్ర కార్యదర్శి జయశ్రీ, జిల్లా ఇంఛార్జ్ మీసాల చంద్రయ్య, పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ కుమార్, రాష్ట్ర నాయకులు చెన్నమనేని వికాస్ రావు, డి.శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికలకు ఇంకా 36 రోజులే సమయమున్నందున ప్రతి ఒక్క కార్యకర్త తమ తమ పోలింగ్ బూత్ పరిధిలో ఇంటింటికీ తిరగాలని చెప్పారు. ఎన్నికల నాటికి ప్రతి ఓటర్ ను కనీసం ఐదుసార్లు కలిసేలా ప్రణాళిక రూపొందించుకోవాలని కోరారు. అందులో భాగంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి చేసిన కార్యక్రమాలతోపాటు ప్రజల పక్షాన చేసిన పోరాటాలతో కరపత్రం రూపొందించామని, వీటితోపాటు కాంగ్రెస్ మోస పూరిత హామీలపైనా రూపొందించిన కరపత్రాన్ని ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికీ పంచి వాస్తవాలను ప్రజల ముందుంచాలని కోరారు.

మరోవైపు ఈ సమావేశంలో రాబోయే నెల రోజులపాటు పార్టీ పరంగా చేపట్టాల్సిన కార్యక్రమాలను పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ప్రేమేందర్ రెడ్డి వెల్లడించారు. అందులో భాగంగా మే 1 నుండి 5 వరకు కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో కనీసం 100 స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లు నిర్వహించాలని పార్టీ నాయకత్వం ఆదేశించింది. ఈనెల 15 నుండి 18 వరకు అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సమావేశాలు నిర్వహించాలని కోరారు.

అట్లాగే ఏప్రిల్ 30న వివిధ మోర్చాల నాయకులతో సమావేశం కావాలని, దీంతోపాటు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని సీనియర్ నేతలతోనూ ప్రత్యేకంగా భేటీ నిర్వహించాలని తెలిపారు. 18 నుండి 23 ఏళ్లున్న యువ ఓటర్లు అత్యంత కీలకమని, వీరితో మండలాల వారీగా సమావేశాలు నిర్వహించి మళ్లీ మోదీ ప్రదాని కావాల్సిన ఆవశ్యకతను వివరించాలని కోరారు. ప్రతి పోలింగ్ బూత్ లో గతంలో వచ్చిన ఓట్ల కంటే అదనంగా 370 ఓట్లు సాధించడమే లక్ష్యంగా పనిచేయాలని చెప్పారు. దేశవ్యాప్తంగా బీజేపీకి 370 సీట్లు రావాలని, ఎన్డీఏ కూటమికి 400 సీట్లకుపైగా రావడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

# మోదీ, సంజయ్ గాలి వీస్తోంది

- కరీంనగర్‌లో బీజేపీకి గతం కంటే రెట్టింపు మెజారిటీ తథ్యం
- రాష్ట్రంలో 10 కంటే ఎక్కువ సీట్లు రాబోతున్నయ్
- బీఆర్ఎస్‌కు ఓటేసేందుకు ఎవరూ సిద్ధంగా లేరు
- పార్లమెంట్ ఎన్నికల రాష్ట్ర ఇంఛార్జీ అభయ్ పాటిల్ వెల్లడి
- కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల మేనేజ్ మెంట్ కమిటీ నేతలతో సమావేశం

**కరీంనగర్ వెలుతురు ఏప్రిల్ 07:** పార్లమెంట్ ఎన్నికల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీతోపాటు బండి సంజయ్ గాలి వీస్తోందని బీజేపీ పార్లమెంట్ ఎన్నికల రాష్ట్ర ఇంఛార్జీ అభయ్ పాటిల్ అన్నారు. కరీంనగర్ పార్ల మెంట్ ఎన్నికల్లో ఈసారి బండి సంజయ్ గతంలో పోలిస్తే రెట్టింపు మెజారిటీతో గెలవబోతున్నారని చెప్పారు. అదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా బీజేపీకి 10 కంటే ఎక్కువ ఎంపీ సీట్లు రాబోతున్నాయని చెప్పారు. ఆదివారం కరీంనగర్ లోని శుభమంగళ కన్వెన్షన్‌లో కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల మేనేజ్‌మెంట్ కమిటీతో అంతర్గత సమావేశం నిర్వహించారు. అభయ్ పాటిల్ తోపాటు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు జి.ప్రేమేందర్ రెడ్డి, దుగ్యాల ప్రదీప్ కుమార్, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, ప్రతాప రామక్రిష్ణ, జిల్లా ఇంఛార్జీ మీసాల చంద్రయ్య, పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా బీజేపీ గెలుపు కోసం నిర్వహించాల్సిన సభలు, సమావేశాలు, కార్యక్రమాలపై అభయ్ పాటిల్ దిశానిర్దేశం చేశారు. సోషల్ మీడియాను విస్తృతంగా ఉపయోగించు కోవాలని సూచించారు. మోదీ ప్రభుత్వం దేశం కోసం చేపట్టిన విప్లవాత్మక చర్యలతో పాటు ప్రజల అభ్యున్నతి కోసం అమలు చేస్తున్న సంక్షేమ




పథకాలపై మీడియాలో ప్రచారం చేయాలని కోరారు. అందులో భాగంగా సామాజిక వర్గాల వారీగా సమావేశం నిర్వహించాలని సూచించారు. అట్లాగే యువత, మహిళ, కార్మికులుసహా వివిధ వర్గాల వారీగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించాలని కోరారు.

అనంతరం అభయ్ పాటిల్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో మోదీ, బండి సంజయ్ గాలి వీస్తోందని, వీటిని ఓట్ల రూపంలో రాబట్టాలంటే పోలింగ్ బూత్, శక్తి కేంద్రాల అధ్యక్షుల పాత్ర కీలకమన్నారు. ఇకపై ప్రతి కార్యకర్త పోలింగ్ తేదీ నాటికి ప్రతి ఓటర్ ను మూడు సార్లు కలిసి బీజేపీకి ఓట్లు వేసేలా ప్రచారం నిర్వహించాలని కోరారు. రాష్ట్రంలోని అన్ని పార్లమెంట్ నియోజకవర్గాల్లో తిరుగుతున్నామని, అన్ని సర్వేలను పరిశీలిస్తున్నామని... ఏ సర్వే చూసినా 8 నుండి 12 సీట్లు రావడం ఖాయమనే చెబుతున్నాయని తెలిపారు. "40 ఏళ్లుగా బీజేపీలో కొనసాగుతున్నానని, నాకున్న అనుభవం మేరకు చెబుతున్నా. రాష్ట్రంలో బీజేపీకి 10 కంటే తక్కువ ఎంపీ సీట్లు వచ్చే అవకాశమే లేదు. తక్కువొస్తే నన్ను అడగండి"అని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలెవరూ బీఆర్ఎస్ కు ఓటేసేందుకు సిద్దంగా లేరని చెప్పిన అభయ్ పాటిల్... గత ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటేసిన ప్రజలంతా ప్రత్యామ్నాయ పార్టీలవైపు దృష్టి సారించారని చెప్పారు. రాష్ట్రంలో మోదీ, సంజయ్ గాలి వీస్తున్నందున ఆయా ఓట్లను బీజేపీకి పడే విధంగా చేయడంలో కార్యకర్తల పాత్రే కీలకమని చెప్పారు. కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల విషయానికొస్తే.... గత పార్లమెంట్ ఎన్నికలతో పోలిస్తే ఈసారి బండి సంజయ్ రెట్టింపు మెజారిటీతో గెలవబోతున్నారని తెలిపారు. ఆర్థిక ప్రగతిలో దేశాన్ని నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతూ ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందిస్తున్న నరేంద్రమోదీ వంటి మహానుభావుడు ఒకవైపు... తానే తెలివైన నాయకుడినని భ్రమించే నాయకుడు రాహుల్ గాంధీ ఒకవైపు ఉన్నారని... ఎవరెన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు మాత్రం మోదీవైపే ఉన్నారని చెప్పారు. పోలింగ్ బూత్ ల వారీగా పనితీరుపై అంచనా వేస్తున్నామని, ఈ విషయంలో కఠినంగా ఉంటామన్నారు. ఎవరేమనుకున్నా తాను పార్టీ కోసం పనిచేస్తానని, వారం రోజుల్లో మళ్లీ కరీంనగర్ కు వస్తానని తెలిపారు.




### బీఆర్ఎస్ నేతలకు రైతులు

# ఇప్పుడు గుర్తుకు వచ్చారు...!?

- దేవాలయాల అభివృద్ధి కోసం ఎంపి బండి సంజయ్ కేంద్రం నుండి ఎన్ని నిధులు తెచ్చారు.
- కాంగ్రెస్ ప్రభుత్వ పాలన పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.
- మానకొండూర్ ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ

**కరీంనగర్, వెలుతురు, ఏప్రిల్ 07:** గత ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రంలో కురిసిన అకాల వర్షాలకు నిజామాబాద్, కామారెడ్డి, సిరిసిల్ల జిల్లాల్లో దాదాపు 20వేల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. వర్షాలకు దెబ్బతిన్న పంటలకు ఎకరాకు రూ.10వేలు సహాయం చేస్తామని దీనికోసం తక్షణమే రూ.228కోట్లు విడుదల చేస్తామని, కౌలు రైతులకు సైతం పరిహారం ఇస్తామని, 10రోజుల్లోనే సహాయం అందజేస్తామని ప్రకటించిన కేసిఆర్, రైతులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు.

అధికారం పోయేటప్పటికి బీఆర్ఎస్ నేతలకు హఠా త్తుగా రైతులు గుర్తుకు వచ్చారు. పంట పొలాలు కూడా గుర్తుకు వస్తున్నాయి. 2017లో రైతులకు బేడీలు వేసి, ఇప్పుడు రైతు దీక్షల పేరుతో మొసలి కన్నీరు కారిస్తే రైతులు నమ్ముతారా..?

వర్షాభావం వల్ల ఏర్పడిన కరువుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కరువు వచ్చిందని ప్రజలకు బూటకపు మాటలు చెబితే ప్రజలు నమ్మే స్థితిలో లేరు. కెసిఆర్ ఇంజినీర్ అవతారం ఎత్తి నిర్మించిన మేడిగడ్డ ప్రాజెక్టు నాణ్యత లోపంతో గేట్లు కుంగిపోతే అందులోని నీటిని సముద్రంలోకి విడిచి కరువుకు కారణమైనారు. మా ప్రభుత్వంలో గడిచిన 3 నెలల్లో రాష్ట్ర వ్యాప్తంగా వైద్య ఖర్చుల కోసం లక్షల రూపాయల ఎల్.ఓ.సి పొందిన రోగుల వివరాలను, ఓవర్సీస్ స్కాలర్ షిప్ పొందిన విద్యార్థుల వివరాలు ఇస్తాము.. ఈ విషయంలో మా ప్రభుత్వంపై కేసిఆర్ చేసిన ఆరోపణలపట్ల పత్రికా ముఖంగా క్షమాపనలు చెప్పాలి.

ఏం చేశారని బిజెపి నేతలు ఓట్లు అడుగు తున్నారు. భద్రాచలంలో ఉన్నది రాముని ఆలయం కాదా.. గుడిలో ఉండే దేవునితో రాజకీయాలు చేస్తున్న బిజెపి నేత బండి సంజయ్ నియోజకవర్గంలో దేవాలయాల అభివృద్ధి కోసం కేంద్రం నుండి ఎన్ని నిధులు తెచ్చారు.

అంతర్జాతీయ స్థాయిలో క్రూడాయిల్ ధర తక్కువగా ఉన్నా పెట్రోల్ ధర తగ్గడం లేదు.

కరీంనగర్ ప్రజలకు ఎంచేసినరో బండి సంజయ్ శ్వేత పత్రం విడుదల చేయాలి.ఎంపీ నిధులతో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలి. బిజెపికి ఎలక్టోరల్ బాండ్స్ ఇచ్చిన వారికి అక్రమంగా కాంట్రాక్టులు కట్ట బెట్టినారు, కేసులను మాఫీ చేసినారు, బిజేపి పాలనలో దేశంలో జరిగిన కుంభ కోణాలను కప్పిపుచ్చి అవినీతి పరులను కాపాడుతుంది బిజేపి. రాష్ట్ర అధ్యక్షునిగా ఏనాడైనా తెలంగాణ విభజన అంశంపై మోడీతో చర్చించినావా అని బండి సంజయ్ ను ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన పట్ల ప్రజలు ఎంతో సంతృప్తి గా ఉన్నారన్నారు.

ప్రజల్లో ఆదరణ కోల్పోయిన బిజెపి బిఆర్ఎస్ నేతలు రోడ్డున పడ్డారని గతంలో కేంద్రంలో బిజేపి, రాష్ట్రంలో బిఆర్ఎస్‌కు ఓటు వేసిన ప్రజలు ఈ ఎన్నికల్లో ఆ పొరపాటు మిగతా.. 2లో

# ప్రభుత్వ భూముల పరిరక్షణకు పాత్రికేయులు తోడ్పడాలి

- గతంలో రసమయి చేసిన భూకబ్జాలు, అక్రమాలను వెలికి తీయాలి
- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**కరీంనగర్, వెలుతురు, ఏప్రిల్ 07:** ప్రభుత్వ భూముల పరిరక్షణకు పాత్రికేయులు కూడా తమ వంతు తోడ్పాటునందించాలని మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. ఆదివారం ఎల్ఎండీ కాలనీలోని అరుంధతి ఫంక్షన్ హాల్‌లో నిర్వ హించిన మానకొండూర్ నియోజవర్గంలోని ఆరు మండలాల మీడియా మిత్రుల ఆత్మీయ సమ్మేళంలో ఆయన మాట్లాడారు. గత బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ, ప్రైవేటు భూముల ఆక్రమణలు యథేచ్ఛగా కొనసాగాయని, మానకొండూర్ నియోజకవర్గంలోనూ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, ఆ పార్టీ నాయకులు పెద్దఎత్తున భూకబ్జాలకు పాల్పడ్డారని ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనలో నిర్నిరోధంగా సాగించిన రసమయి భూకబ్జాలు, అక్రమాలను వెలికి తీయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రభుత్వ, ప్రైవేటు భూములను కబ్జా చేసే వారిపై ప్రభుత్వం ఉక్కు పాదం మోపుతుందని ఆయన స్పష్టం చేశారు. నియోజకవర్గ



ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే రాజకీయాల్లోకి వచ్చానని, ఆస్తుల సంపాదించుకోవాలన్న తపన తనకెంత మాత్రం లేదన్నారు. తాను ఉద్దేశపూర్వకంగా తప్పిదాలకు పాల్పడ బోనని, నా వల్ల ఏదేని తప్పిదం జరిగితే సవరించుకోవడానికి కూడా సంశయించబోనన్నారు. నియోజవర్గంలోని పాత్రికే యులందరితో తనకు సత్సంబంధాలున్నాయని, వృత్తిపరంగా వారు ఎదుర్కొంటున్న ఒత్తిళ్లు, సమస్యల గురించి తనకు తెలుసునన్నారు. ఎన్నికల అనంతరం జర్నలిస్టుల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

2014 నుంచి ప్రధాని నరేంద్ర మోడీ గ్రాఫ్ పడిపోతున్నదని, స్కామ్‌లతో ఆయన పాలన అవినీతిమయమైందని విమర్శిం చారు. ఎలక్ట్రోరల్ బాండ్ల వ్యవహారం అతి పెద్ద స్కామ్‌గా అవతరించిందని, లిక్కర్ వంటి స్కామ్‌లలో నిందితులుగా ఉన్న వ్యక్తులకు సంబంధించిన సంస్థలు, కంపె నీల నుంచి పెద్ద మొత్తంలో జరిగిన ఎన్నికల బాండ్ల కొనుగోళ్లకు చెందిన డబ్బు బీజేపీ ఖాతాలో జమ కావడమే ఇందుకు కారణమని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, వివిధ ప్రెస్ క్లబ్‌ల అధ్యక్షులు, బాధ్యులు పాల్గొన్నారు.

వెలుతురు
GeneralNEWS
సోమవారం
08, ఏప్రిల్ 2024



## బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులు

### కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కాటా శ్రీనివాస్ గౌడ్

**జిన్నారం వెలుతురు ఏప్రిల్ 07:**
జిన్నారం మండలం మాదారం గ్రామంలోని సుదర్శన్ వారి బృందాలతో ఆదివారం రోజున బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తూ కాంగ్రెస్ పార్టీలో పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ గారి సమక్షంలో పార్టీ లో చేరారు.

## ఖాజిపల్లిలో జామియా మసీద్‌లో ఇఫ్తార్ విందు

### ముఖ్య అతిథిగా హాజరైన కాట శ్రీనివాస్ గౌడ్

**జిన్నారం మండలం వెలుతురు 07:**
హిందూ ముస్లిం సోదర భావానికి ప్రతీకైన పవిత్రమైన రంజాన్ మాసం సందర్భంగా జిన్నారం మండలం ఖాజిపల్లి గ్రామంలోని జామియా మసీద్ లో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేసి వాహబ్ మరియు రాహూఫ్ గార్ల



ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్యఅతిథిగా పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ హాజరై ఉపవాస దీక్షలు విరమించారు.

## ఎండ తీవ్రంత దృష్ట్యా అన్ని పాఠశాలల్లో నీటి గంటలు మోగించాలి : జాజుల లింగంగౌడ్

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 07:**
రోజు రోజుకు మామూలు కంటే నాలుగు,ఐదు డిగ్రీల ఉష్ణోగ్రతలు ఎక్కువ నమోదు అవుతున్న తరుణంలో అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ మరియు పాఠశాలలలో రోజుకు నాలుగుసార్లు నీటిగంటలు మోగించేలా చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ విద్యాశాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండాకాలంలో శరీరంలో నీటి నిలువలు తగ్గడంతో చాలామంది అస్వస్థత గురి అయి నిరసించి ఆసుపత్రుల పాలయ్యే అవకాశం ఉందన్నారు ఇప్పటికే కేరళ మరియు తమిళనాడు రాష్ట్రాలలో ఈ విధానాన్ని అమలు చేస్తున్నారన్నారు. తప్పనిసరిగా నీటి గంటలు మోగించేలా ప్రభుత్వం మరియు విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకొవాలి.





**యాదగిరిగుట్ట వెలుతురు ఏప్రిల్ 07:**
భారతీయ జనతా పార్టీ యాదగిరిగుట్ట పట్టణం ప్రశాంత్ నగర్ 148వ బూతు ఛాయ పై చర్చ యాదగిరిగుట్ట పట్టణం అధ్యక్షురాలు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరుపబడుతున్నాయి ఈ కార్యక్రమానికి బిజెపి ఉపాధ్యక్షురాలు బోడరాధ బొమ్మగాని రాజమణి కమ్మ గిరి స్వాతి అమ్మకి స్వాతి లావణ్య శ్రీవాణి పద్మ లత ఉమా కవిత జయమ్మ స్రవంతి కవితలు పాల్గొన్నారు

## కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలి




**యాదగిరిగుట్ట వెలుతురు ఏప్రిల్ 07:** భారతీయ జనతా పార్టీ యాదగిరిగుట్ట పట్టణంలో మన ప్రియతమ ప్రధానమంత్రి పథకాలు వీధి వీధికి ప్రజలలో వివరించడం పార్లమెంటు ఎలక్షన్లలో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని బుర్ర నర్సన్న గారిని గెలిపించాలని చెప్పడం జరిగినది ఈ సీనియర్ నాయకురాలు బొమ్మగాని రాజమణి కార్యక్రమానికి టౌన్ అధ్యక్షురాలు బొడ్డు సుజాత బిజెపి ఉపాధ్యక్షురాలు బోడరాధ గుర్రం వసంత రచ్చ హేమలత సత్తమ్మ పల్లవి స్వరూప వరలక్ష్మి మనమ్మ నాగమణి చంద్రకళ పాల్గొన్నారు భారతమాత కి జై నరేంద్ర మోడీ గారి నాయకత్వం వర్ధిల్లాలి.

## క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు మంచి ఆరోగ్యాన్ని అందిస్తుంది

### పోటీల్లో విజయం సాధించిన విజేతలకు బహుమతులు అందజేసిన 'కాట శ్రీనివాస్ గౌడ్'

**అమీన్ పూర్ వెలుతురు ఏప్రిల్ 07:**
అమీన్ పూర్ మున్సిపాలిటీ సాయి అంబికా కాలనీ లో అమీన్ పూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ జెనరల్ సెక్రటరీ రమేష్ గారి ఆధ్వర్యంలో మార్చ్ 23వ తేదీన ప్రారంభమైన (spartans cricket league) స్పార్టన్స్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ లో 12 టీములు తలపడగా ఈరోజు ఫైనల్స్ లో




ఆర్ఆర్ హెూమ్స్ మరియు హ్యాపీ హెూమ్స్ టీము తలపడగా ఈ మ్యాచ్ కు ముఖ్య అతిథిగా పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ శ్రీ కాట శ్రీనివాస్ గౌడ్ గారు హాజరై మ్యాచ్ ను వీక్షించి, పోటీల్లో విజయం సాధించిన విజేతలకు నగదు మరియు బహుమతులు అందజేశారు.







### దేశవ్యాప్తంగా కులగనణ చేస్తామని

# కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చేర్చడం హర్షనీయం

### బీసీల ఆకాంక్షలు గౌరవించి మేనిఫెస్టోలో చేర్చిన రాహుల్ గాంధీకి ధన్యవాదాలు

### బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 07:**
తాము అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా సమగ్ర కులగనణ చేపట్టి బీసీ రిజర్వేషన్లను 50 శాతం పెంచుతామని, అలాగే ప్రస్తుతం రిజర్వేషన్లపై కొనసాగుతున్న 50% పరిమితిని ఎత్తివేస్తామని, మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా కల్పిస్తామని నిన్న హైదరాబాదులో జరిగిన కాంగ్రెస్ పార్టీ జన జాతర సభలో విడుదల చేసిన కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చేర్చడం అభినందనీయమని, ఇందుకు చొరవ చూపిన ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి సమస్త బీసీ సమాజం తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్



గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు

దేశవ్యాప్తంగా జరిగే జాతి జనగణలో బీసీ కులగనన చేపట్టి బీసీలకు జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని, దేశంలో రిజర్వేషన్లపై కొనసాగుతున్న యాభై సీలింగ్ పరిమితిని ఎత్తివేయాలని, చట్టసభల్లో బీసీలకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు, మహిళా బిల్లులో బీసీ మహిళకు సబ్ కోట కల్పించాలనే ప్రధాన డిమాండ్లతో అనేక సంవత్సరాలుగా దేశ వ్యాప్తంగా బీసీలు ఉద్యమిస్తుంటే బిజెపి ప్రభుత్వం గత పదేళ్ల కాలంగా బిసిల ఆకాంక్షలను గౌరవించలేదని, పైగా రిజర్వేషన్ల స్ఫూర్తికి భిన్నంగా ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తీసుకొచ్చిందని జాజుల అన్నారు. చాలాసార్లు ఢిల్లీలో, అలాగే హైదరాబాదులో రాహుల్ గాంధీ గారిని బీసీ సంఘాలు ప్రత్యక్షంగా కలిసి బీసీ డిమాండ్లపై చర్చించడం జరిగిందని, బీసీ డిమాండ్లపై రాహుల్ గాంధీ సానుకూలంగా స్పందించడమే కాకుండా ప్రస్తుతం దేశవ్యాప్తంగా జరుగుతున్నటువంటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బీసీల ఆకాంక్షలను డిమాండ్లను నెరవేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చడమే కాకుండా నిన్న జరిగిన కాంగ్రెస్ పార్టీ జన జాతర మీటింగ్లో లక్షల ఎనిమిది సాక్షిగా రాహుల్ గాంధీ గారు స్వయంగా ప్రకటించడం చాలా శుభ పరిణామం అన్నారు

అలాగే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లల్లో కూడా అగ్రకులాల వారికే కాకుండా ఇతర బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ కులాలకు కూడా అవకాశం కల్పిస్తామని, అలాగే దేశవ్యాప్తంగా బీసీ బాలికల కోసం సావిత్రిబాయి పూలే పేరిట సంక్షేమ హాస్టల్ గురుకులాలను తీసుకొస్తామని మేనిఫెస్టోలో పేర్కొనడం చాలా గొప్ప విషయమన్నారు

కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలోని న్యాయపత్రంలో ఈ అంశాలను చేర్చడం అధికారంలోకి రాగానే అమలు చేస్తామని లక్షలా అన్నది సాక్షిగా రాహుల్ గాంధీ ప్రకటించడం బీసీల్లో ఎంతో భరోసా, విశ్వాసం కలిగించిందని, ఇందుకు రాహుల్ గాంధీ గారికి ఈ సందర్భంగా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

## పవిత్ర రంజాన్ ఉపవాస దీక్ష : జామియా మసీదులో ఇఫ్తార్ విందు

### పి.ఎం.పి, అర్.ఎం.పి డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ అఫ్సర్ అధ్వర్యంలో ఇఫ్తార్

**వెలుతురు తూప్రాన్, ఎప్రిల్, 07:**
పవిత్ర రంజాన్ ఉపవాస దీక్షలు ఆదివారం సాయంత్రం తూప్రాన్ పట్టణంలోని కిందివాడ జామియా మసీదు లో అర్.ఎం.పి, పి.ఎం.పి డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ అఫ్సర్ అధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

ఈ సందర్భంగా డాక్టర్ అఫ్సర్ మాట్లాడుతూ పవిత్ర దైవ గ్రంథం ఖురాను అవతరించినది "రమదాన్" మాసంలోనే అని తెలిపారు. రమదాన్ పండుగ కు మరో పేరు "ఈద్ ఉల్ ఫిత్ర". ఈ నెలలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఫిత్రా జకాత్ దానధర్మాలు చేస్తుంటారనీ తెలిపారు. పండుగలు మన జీవన స్రవంతిలో భాగమై మన జాతీయతకు, సంస్కృతీ వికాసానికి దోహదం చేస్తూ ఉన్నాయి అని అన్నారు.

' పండుగ ' అనేది ఏ మతానికి సంబంధించినదైనా సరే దాని వెనుక ఒక సందేశం దాగి వుంటుందన్నారు. ' పండుగ ' మానావాళికి హితాన్ని బోధిస్తుందాన్నారు. ముస్లింలు అత్యంత



పవిత్రంగా జరుపుకునే "రమదాన్" పండుగ సైతం ఇదే హితాన్ని మానవాళికి అందిస్తుందని తెలిపారు. ముస్లింలు చాంద్రమాన కేలండర్ను అనుసరిస్తారాని, చాంద్రమానాన్ని అనుసరించే ఇస్లామీయ కేలండర్ తొమ్మిదవ నెల "రమదాన్", దీనిని ముస్లింలు అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు అని తెలిపారు. దానికి ప్రధానమైన కారణం ' దివ్య ఖురాన్' గ్రంథం ఈ మాసంలో అవిర్భవించడమే! అన్నారు.

క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే "రమదాన్" మాసం అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్యరాజు, గరిగే నర్సింగ్ రావు, కుమ్మరి రమేష్, మామిండ్ల అనిల్ ముదిరాజు, తీగల భాస్కర్ ముదిరాజు, బి.రవి ముదిరాజు, మహేష్ యాదవ్, మురళి గౌడ్, ముస్లిం మైనార్టీ సోదరులు మహమ్మద్ అహమ్మద్, హూసేన్, ముబిన్, రిజ్వాన్, లతీఫ్, షానవాజ్, ఫారూఖ్, హమ్మద్, సాధక్, మసుధ్, హాఫిజ్, తదితరులు పాల్గొన్నారు.

## కనుల పండుగ జాతీయ ఉగాది కవి సమ్మేళనం

**హైదరాబాద్ వెలుతురు 07:**
శ్రీ కోది నామ సంవత్సర ఉగాది జాతీయ కవి సమ్మేళనం ఆదివారం రోజున శంకర్ మఠంలో శతాధిక కవులతో తెలుగు భాషా చైతన్య సమితి నిర్వహణలో లక్ష సాధన ఫౌండేషన్,




కుసుమ ధర్మన్న కళాపీఠం, గోల్కొండ సాహితి కళా సమితి, దర్పణం సాహిత్య వేదిక,ప్రగతిశీల వీరశైవ సమాజంసంయుక్త ఆధ్వర్యంలో తెలుగు భాష చైతన్య సమితి అధ్యక్షులు బడే సాబ్ నిర్వాణలో నిర్వహించడం జరిగింది మరియు ఉగాది విశిష్ట పురస్కారాల ప్రధానం వివిధ రంగాలకు చెందిన ఐదుగురుకు ఇవ్వడం జరిగింది ఆళ్ల రామకృష్ణ సామాజిక సేవకుడు ఆధ్యాత్మిక రంగం వాచ స్పతి డాక్టర్ మర్రి కృష్ణారెడ్డి, సాయితీరంగంలో వేమూరి అనంత కృష్ణ శర్మకి, డాక్టర్ బలిజేపల్లి నాగరత్నం కి,ప్రముఖ గాయని వేమూరు మంజులకి ఉగాది విశిష్ట పురస్కారాలు ప్రధానం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఐపీఎస్ ఆఫీసర్ ఈస్ట్ జోన్ డిసిపి గిరిధర్ రావుల గారు మాట్లాడుతూ ఉగాది పండుగ సమస్త జీవరాశుల స్వేచ్ఛ జీవన విధానానికి ఎలా ఉపగరిస్తుందో వివరిస్తూ ఈ భూమి మీద అన్నిటిని ప్రేమించాలని ముఖ్యంగా పకృతిలో మనం ఉండాలని ప్రకృతిని మనం ప్రేమిస్తే అది మనల్ని ప్రేమిస్తుందని అప్పుడే ఈ భూమ్మీద వసుదైక కుటుంబం గా ఉంటామని ఆయన అభిప్రాయపడ్డారు మరో అతిథి తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ బాలా చారి మాట్లాడుతూ కవితలన్నీ సృజనాత్మక రంగంలో





ఉండాలని ఆదర్శంగా ఉండాలని కవిత్వం కొత్తకోణంలో రాయాలని అందుకు కవులు తమ కాలాన్ని పదును పెట్టాలని ఆయన సూచించారు డాక్టర్ జయ రాములు మాట్లాడుతూ శాలివాహన శకం గురించి వివరంగా వివరించారు ఈ భూమి మీద ఏది తక్కువ కాదు ఏది ఎక్కువ కాదు అన్ని సమానమేనని సూచించారు ముగింపు సభకు విచ్చేసిన ఆచార్యకసిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ చతుర్విధ వేదాలలో ప్రకృతికి సంబంధించిన అనేక విషయాలు అంశాలు మానవ జీవన విధానానికి అనుసందంగా ఉంటాయని ఆహారం ఆరోగ్య విషయంలో పకృతి వివరిస్తుందని ఉగాది వసంత రుతువులో అందరిని ఉత్సాహపరుస్తుందని వివరించారు ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా వహించిన ప్రముఖ కవి విమర్శకులు చంద్రమౌళి గారు మాట్లాడుతూ కవులు తమ తమ కవిత్వాన్ని భావితరాలకు అందించే విధంగా కవిత్వం రాయాలని, మన సాంప్రదాయంలో వచ్చే పండుగలు అన్నిటిని వివరిస్తూ అలాంటి కవిత్వం వచ్చినప్పుడే మన కవిత్వానికి మంచి గుర్తింపు ఆదరణ ఉంటుందని ఆయన సూచించారు ప్రారంభ సభకు సభాధ్యక్షులుగావహించిన ప్రముఖ కవి విమర్శకులు గంటా మనోహర్ రెడ్డి గారి మాట్లాడుతూ ఉగాది పండుగ వసంత




రుతువు అందరిని ఉత్సాహాన్ని ఉరకలెత్తిస్తుందని వసంత రుతువు అందరికీ పిల్లలకు పెద్దలకు ఉగాది అంటేనే చాలా సంతోషం మంచి జీవితంలో షడ్రుచులు ఎంత ముఖ్యమో ఉగాది పండుగ రోజు పచ్చడి తాగడం కూడా అంతే ముఖ్యమని ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో కవి సమ్మేళనం నిర్వాణ డాక్టర్ రాధాకుసుమ కుసుమ ధర్మన్న కళాపిటం చైర్పర్సన్,ప్రజ్ఞ రాజు లక్ష సాధన సాధన ఫౌండేషన్ చైర్మన్,తెలంగాణ మోడల్ స్కూల్ జాయిన్ డైరెక్టర్ శ్రీమతి సరోజినీ దేవి,బద్రీనాథ్ ప్రగతిశీల వీరశైవ సమాజం అధ్యక్షులు నేటి నిజం పత్రికా సంపాదకులు బైసా దేవదాస్ డాక్టర్ రాజారత్నం ఓరియంటల్ కళాశాల డీన్,కే నరేందర్ రెడ్డి ప్రముఖ ప్రముఖపారిశ్రామికవేత్త,నక్క శ్రీనివాస్ యాదవ ప్రముఖ సంఘ సేవకులు రాధా రాణి, జెవి కుమార్,రవీందర్ అరవ, మండల గురునాథం తదితరులు పాల్గొన్నారు.



## మయూరి మల్టీ స్పెషలిటి ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు

### నిబంధనలకు విరుద్ధంగా ఆసుపత్రి నిర్వహణ

### అల్లోపతి చట్టం నిబంధనలు పాటించకపోతే చట్టప్రకారం చర్యలు

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి మాలతి

**ఖమ్మం వెలుతురు ఏప్రిల్ 07:**
ఆదివారం రోజున ఖమ్మం పట్టణంలో గల మయూరి మల్టీ స్పెషలిటి ఆసుపత్రి ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి మాలతి, ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.సైదులు కలసి తమ సిబ్బందితో ఆకస్మికంగా తనిఖీలు చేసి ఆలోపతి చట్ట నిబంధనలు పాటించకుండా, ఆపరేషన్ థియేటర్ నందు ఉపయోగించిన వాయిల్స్, లోడెడ్ సిరంజెస్ ఉంచటం, అన్ని స్పెషలటీస్ కు వక్కటే ఆపరేషన్ తీయేటర్ ఉండటం, వెయిటింగ్ రూమ్ లేకపోవటం, స్త్రీ, పురుషులకు విడిగా టాయిలెట్ సౌకర్యం లేకపోవటం స్టీరిల్యైషన్ బయట ఉండటం, వ్యాధులు శోకకుండా ఉండేందుకు తగిన ఏర్పాట్లు చేయకపోవడం, అవుట్ పేషెంట్ రిజిస్టర్ సరిగ్గా వ్రాయకపోవట, ఎం టీ పి పర్మిషన్ లేకపోయినా అబార్షన్లు జరుగుతుందడం, ఈ ఎస్ ఐ పర్మిషన్ సర్టిఫికెట్, స్పెషలిటీ సర్వీస్ ల బోర్డు డిస్ప్లే ఉంచకపోవడం లాంటి ని గుర్తించి ఆసుపత్రి నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నట్లు గుర్తించి, ఆపరేషన్ థియేటర్ ను సీస్ చేసి, పై విషయం లకు వివరణ ఇవ్వమని షో కాజ్ నోటీసు జారీ చేశారు. అల్లోపతిక్ చట్టం నిబంధన లు పాటించక ఆసుపత్రిని నిర్వహిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకొంటామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో సాంబశివ రెడ్డి, ఉపేందర్, నజీర్‌లు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ నేతలకు రైతులు ఇప్పుడు గుర్తుకు వచ్చారు...!?

మొదటిపేజీ తరువాయి..
చేయకూడదని నిర్ణయించుకున్నారు.

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి ప్రజా స్వామ్యాన్ని కాపాడాలని విజ్ఞులైన తెలంగాణ ప్రజలను కోరుతున్నాము..

తుక్కుగూడ సభను విజయవంతం చేసిన ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సమావేశంలో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, మానకొండూరు నియోజకవర్గ సమన్వయకర్త మల్యాల సుజిత్ కుమార్, అనుబంధ సంఘాల అధ్యక్షులు కర్రసత్య ప్రసన్న రెడ్డి ,పులి ఆంజనేయులు గౌడ్ ,పడాల రాహుల్, శ్రావణ్ నాయక్, కొరివి అరుణ్ కుమార్, నాయకులు పంజాల స్వామి గౌడ్, మొరంపల్లి రమణారెడ్డి ,అంతగిరి వినయ్ కుమార్, పురుమల్ల మనోహర్, సొల్లు బాబు, కంది తిరుపతిరెడ్డి, సుధాకర్, నూనె గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## చందిప్ప మరకత శివాలయానికి
# వ్యాపారవేత్త సుధీర్ జైన్ విరాళం

**శంకర్‌పల్లి ఏప్రిల్ 07 (వెలుతురు):** శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11 వ శతాబ్దానికి చెందిన మరకత శివాలయానికి విరాళాలు రావడం సంతోషంగా ఉందని ఆల్ ఇండియా ప్రచార కమిటీ చైర్మన్ దయాకర్ రాజు అన్నారు. ఆదివారం హైదరాబాద్ కు చెందిన ప్రముఖ వ్యాపారస్తుడు సుధీర్ జైన్ ఆలయానికి రూ. లక్ష 111 విరాళం అందజేశారు. ఈ సందర్భంగా సుధీర్ జైన్ స్వామి వారిని దర్శించుకుని తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు. ఆల్ ఇండియా కమిటీ చైర్మన్ దయాకర్ రాజు... సుధీర్ జైన్ కు శేష వస్త్రంతో సత్కరించి, స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. అనంతరం దయాకర్ రాజు మాట్లాడుతూ దాతల సహకారం మరువలేదన్నారు. సుధీర్ జైన్ మాట్లాడుతూ మరకత శివాలయాన్ని దర్శించుకోవడం ఎంతో అనుభూతిని ఇచ్చిందని తెలిపారు. ఆలయానికి విరాళాలు ఇవ్వడానికి దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సదానందం గౌడ్, అడ్డు సంతోష్ యాదవ్, గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన కార్పొరేటర్
# బైటింటి శారదా ఈశ్వర్ రెడ్డి

**మేడిపల్లి వెలుతురు:**
మేడిపల్లి డివిజన్ అభివృద్ధి కోసమే కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు పీర్జాదిగూడ మూడవ డివిజన్ కార్పొరేటర్ బైటింటి శారదఈశ్వర్ రెడ్డి తెలిపారు.మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేశ్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి,బి బ్లాక్ అధ్యక్షుడు మహేష్ గౌడ్ అధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరిన బైటింటి శారదఈశ్వర్ రెడ్డి



మాట్లాడుతూ...డివిజన్ అభివృద్ధి కొరకే కాంగ్రెస్ పార్టీలో చేరానని,అభివృద్ధి అధికార కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ ఫలాలను డివిజన్ ప్రజలకు అందేలా కృషి చేస్తానని అన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్పొరేటర్ సుమన్

## కండువా కప్పి ఆహ్వానించిన సిఎం రేవంత్ రెడ్డి

**మేడిపల్లి, వెలుతురు:**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో..మేడ్చల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి,టీపిసిసి ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గం ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ ఆద్వర్యంలో బోడుప్పల్ నగరపాలక సంస్థ 21వ డివిజన్ కార్పొరేటర్ భూక్య సుమన్ నాయక్ ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్పొరేటర్ సుమన్ కి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.డివిజన్ అభివృద్ధికి సహకరించాలని కోరారు సుమన్ కోరారు. సుమన్‌తో పాటు కాంగ్రెస్ పార్టీలో చేరినవారిలో కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్ సింగిరెడ్డి పద్మారెడ్డి,సీసా వెంకటేష్ గౌడ్,మోదుగు లావణ్య శేఖర్ రెడ్డి,మోహన్ రెడ్డి,విక్రమ్ గౌడ్,తదితరులు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.ఈ కార్యక్రమంలో బోడుప్పల్ నగరపాలక సంస్థ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహారెడ్డి,బి బ్లాక్ జనరల్ సెక్రెటరీ కొత్త కిషోర్ గౌడ్,జనరల్ సెక్రెటరీ కొత్త ప్రభాకర్ గౌడ్,కార్పొరేటర్లు తోటకూర అజయ్ యాదవ్,బొమ్మక్ కళ్యాణ్,కుర్రి శివశంకర్,కొత్త సుశాంత్ గౌడ్,గణేష్ నాయక్,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవకై సొంత గూటికి

## కార్పొరేటర్ పప్పుల రాజేశ్వరి అంజిరెడ్డి

**మేడిపల్లి వెలుతురు:** మేడిపల్లి అభివృద్ధి కొరకు,ప్రజలకు సేవ చేయాలనే దృఢ సంకల్పంతో పార్టీ మారినట్లు పీర్జాదిగూడ 26వ డివిజన్ కార్పొరేటర్ పప్పుల రాజేశ్వరి అంజిరెడ్డి తెలిపారు.మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జ్ వజ్రేష్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్



రెడ్డి,బి బ్లాక్ అధ్యక్షుడు మహేష్ గౌడ్ అధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో పప్పుల స్పందిస్తూ...వార్డు మెంబర్,ఎంపీటీసీ,కార్పొరేటర్ గా ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన ప్రజలకు ఇంకా సేవ చేయాలంటే అది అధికార కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తానని అన్నారు.తన రాజకీయ జీవితమంతా కాంగ్రెస్ పార్టీతోనే ముడిపడి ఉందని,పరిస్థితుల ప్రభావం వలన ఆనాడు పార్టీ మారినా నేడు సొంత గూటికి చేరటం సంతోషంగా ఉందని అన్నారు.




# వ్యాయామంతో ఆరోగ్యం మెరుగు : డాక్టర్ కృష్ణ చైతన్య రావు

## 5కే రన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు..

**కూకట్‌పల్లి, వెలుతురు:**
ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్క మనిషి వ్యాయామం చేయడం వలన తమ ఆరోగ్యాలను కాపాడుకోవచ్చని డాక్టర్ కృష్ణ చైతన్య రావు అన్నారు. వరల్డ్ హెల్త్ డే సందర్భంగా కూకట్ పల్లిలోని మై హెల్త్ హాస్పిటల్ ఆధ్వర్యంలో 5కే మారథన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ పాల్గొని జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాక్స్ హెల్త్ హాస్పిటల్ డైరెక్టర్ కృష్ణ చైతన్య రావు మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో ప్రతి మనిషి ఆరోగ్యపరంగా గుండె సమస్యలు కిడ్నీ సమస్యలు ఆడవాళ్లు గైనకాలజీ సమస్యలతో బాధపడుతున్నారని వాటిని అరికట్టాలంటే ప్రతి ఒక్కరూ ప్రతిరోజు వ్యాయామాలు చేయడము రన్ చేయడం వల్ల ఆరోగ్య సమస్యల నుంచి తప్పించుకునే అవకాశం ఉందని తెలియజేశారు. అదేవిధంగా డాక్టర్ స్నేహ రెడ్డి మాట్లాడుతూ గుండె సమస్యలు కిడ్నీ సమస్యలతో బాధపడుతున్నారని దానికి కారణం ఎలాంటి వ్యాయామం చేయకుండా ఉండడం వల్ల బరువు పెరిగి సమస్యలు ఎదురవుతున్నాయని ప్రతిరోజు వ్యాయామం చేయడం వలన రన్నింగ్ చేయడం వలన సమస్యలను నిర్మూలించవచ్చని అన్నారు.


దానికి అనుగుణంగానే వరల్డ్ హెల్త్ డే సందర్భంగా మై హెల్త్ హాస్పిటల్ ఆధ్వర్యంలో 5కె రన్ నిర్వహించామని అన్నారు.

ఈ కార్యక్రమంలో 5కే రన్‌లో గెలిచిన డాక్టర్ కిరణ్, శ్రీనివాసులకు మెడల్ అందజేసి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జయంత్ రెడ్డి, డాక్టర్ ప్రేమ్ కుమార్ రెడ్డి, అన్వేష్ చౌదరి, భాస్కరరావు,శిరీష తదితరులు పాల్గొన్నారు.

# నీటిని విక్రయిస్తున్న వాటర్‌ప్లాంట్ నిర్వాకులపై బస్తీవాసులు ఆగ్రహం

**కూకట్‌పల్లి, వెలుతురు:**
కూకట్‌పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తీలో అక్రమంగా వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి నీటిని విక్రయిస్తూ భూగర్భ జలాలను ఎండగడుతున్న వాటర్ ప్లాంట్ నిర్వాహకులపై బస్తి వాసులు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఆదివారం బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు చంద్ర రెడ్డి సమక్షంలో శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ శివాలయం సమీపంలోని 15, 16 మధ్య రోడ్లో ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమానికి బస్తివాసులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి అక్రమ వాటర్ ప్లాంట్లను తొలగించాలని డిమాండ్ చేశారు. అడుగంటుతున్న భూగర్భ జలాలతో రానున్న రోజుల్లో పాపిరెడ్డి నగర్ బస్తీలో నీటి కొరత తీవ్ర రూపం దాల్చే ఆస్కారం ఉందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. భూగర్భ జలాలను తోడేస్తున్న అక్రమ వాటర్ ప్లాంట్లను తొలగించేందుకు అధికారులు ఎందుకు వెనకడుగు వేస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని హెచ్చరించారు. భూగర్భ జలాలను కాపాడాల్సిన అధికారులు నిద్రావస్థను వీడి బస్తీ వాసుల సమస్యను పరిష్కరించేందుకు పాటుపడాలన్నారు. ఇకనైనా ఉన్నత అధికారులు మేలుకొని బస్తీలో వెలసిన అక్రమ వాటర్ ప్లాంట్లను వెంటనే తొలగించి భావితరాలకు ఉపయోగ పడాల్సిన నీటిని కాపాడాల్సిన బాధ్యతను సక్రమంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.

అధికారులు తీరులో మార్పు రాకపోతే బస్తి వాసులందరూ ఏకమై వాటర్ ప్లాంట్లను తొలగించాల్సిన పరిస్థితి ని తీసుకురావద్దని హెచ్చరించారు. కొంతమంది స్థానిక నేతలు అక్రమ వసూళ్లకు పాల్పడుతూ ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించడంతో బస్తీలో వాటర్ ప్లాంట్లు యదేచ్ఛగా చలామణి అవుతున్నాయన్నారు. నిత్యం అక్రమ వాటర్ ప్లాంట్ల ద్వారా లక్షల లీటర్ల విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్న వాటర్ ప్లాంట్ దళారులపై అధికారులు చర్యలు తీసుకోకపోవడం




పలు అనుమానాలకు తావుతీస్తుందన్నారు. ఇదే విషయమై పలుమార్లు జిల్లా కలెక్టర్‌కు, కూకట్‌పల్లి మండల తాసిల్దార్‌కు, కూకట్‌పల్లి జిహెచ్ఎంసి అధికారులకు, స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసిన సమస్యకు పరిష్కారం దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు మేలుకొని సంబంధిత అధికారులను అప్రమత్తం చేసి తక్షణమే అక్రమ వాటర్ ప్లాంట్లను తొలగించి బస్తివాసులకు వేసవిలో నీటి కొరత లేకుండా చూడాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి భగవంతు రెడ్డి క్యాషియర్ నరసింహులు ముదిరాజ్ సిహెచ్ ,రామకృష్ణారెడ్డి. ఎం. అనంత రాములు, పేర్ని ధర్మారావు, హనుమంత రెడ్డి, చంద్రయ్య, శేఖర్ రెడ్డి, శరత్ రెడ్డి, జగదీషకిరణ్, శివ, జిబి ,కన్నారావు, ఆంజనేయులు, బాగిరెడ్డి, పాండు గౌడ్, పెంటయ్య గౌడ్, ఇంద్రసేనారెడ్డి, ఎస్. యాదగిరి మేస్త్రి, బాల్ రెడ్డి, వీరబాబు, గోపాల్, చిట్టిబాబు, మోహన్ రెడ్డి, ప్రతాపరెడ్డి, ఎం.కనకారెడ్డి, తిరుపతిరెడ్డి, రాజిరెడ్డి, అరుణ, పద్మ, శోభ, లత, పద్మ, మనమ్మ, పెద్ద ఎత్తున బస్తి ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసే ప్రభుత్వం

## - టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

**కూకట్‌పల్లి, వెలుతురు:**
కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసే ప్రభుత్వం అని టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీగంధం అన్నారు. ఆదివారం నియోజకవర్గ పరిధిలోని బాలా నగర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహిళా కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశము మరియు బాలానగర్ డివిజన్ అధ్యక్షులు మధు గౌడ్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు . ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా మల్కాజ్ గిరి పార్లమెంటు అభ్యర్ధి పట్నం సునీత మహేందర్ రెడ్డి, కుమారుడు పట్నం రెనీష్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్య క్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో తుక్కుగూడలో విడుదల చేసిన ఆరు గ్యారెంటీల మేనిఫెస్టో ప్రజలను ఆకట్టుకుందని దీంతో ప్రజలు కాంగ్రెస్ ను నమ్మి ఓటేసి గెలిపించారన్నారు. వారి నమ్మకాలని గౌరవిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 100 రోజులలోనే ఐదు గ్యారెంటీలను అమలు చేయడం జరిగిందన్నారు. అంతే కాకుండా శనివారం జరిగిన తుక్కుగూడ బహిరంగ సభలో రాహుల్ గాంధీ ఆవిష్కరించిన మేనిఫెస్టోలో నారి న్యాయ్ కూడా ఉందని అంటే మహిళలకు న్యాయం చేయడంలో భాగంగా పేద కుటుంబంలోని మహిళలకు ఏడాదికి ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. మహిళల శ్రేయస్సు కోసం కాంగ్రెస్ పార్టీ




కట్టుబడి ఉంటుందని అన్నారు. గత పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీగా రేవంత్ రెడ్డిని ఘన విజయంతో గెలిపించినట్లుగానే ప్రస్తుత కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి ని కూడా గెలిపించాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కూకట్ పల్లి నియోజకవర్గ బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా బ్లాక్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాళ్లు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ మరియు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మల్కాజిగిరి పార్లమెంటు సీటును లక్ష ఓట్లకుపైగా మెజారిటీతో కాంగ్రెస్ గెలిపించుకుంటుంది

## కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్

**కూకట్‌పల్లి, వెలుతురు:**
మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం సీటును లక్ష ఓట్లకు పైగా మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ గెల్చుకుంటుందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఆదివారం బాలనగర్ లోని పార్టీ కార్యాలయంలో మహిళా కార్యకర్తలతో మరియు బాలానగర్ డివిజన్ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి తనయుడు రినీష్ రెడ్డి, బండి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కేసీఆర్ పదేళ్లలో తెలంగాణ ప్రజలకు చేసిన మోసాన్ని ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తామని చెప్పి ఇవ్వక పోవడంతోనే బిఆర్ఎస్ ను ప్రతిపక్షానికే పరిమితం చేశారని ధ్వజమెత్తారు. పనిచేసిన వారికి ఇందిరమ్మ కమిటీల్లో ప్రాధాన్యత ఇస్తామన్నారు. కార్యకర్తలందరూ కలిసికట్టుగా సమన్వయం చేసుకుంటూ పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. శనివారం




తుక్కుగూడలో జరిగిన జనజాతర సభలో రాహుల్ గాంధీ ఆవిష్కరించిన కాంగ్రెస్ మేనిఫెస్టోలో మహిళలకు పెద్దపీట వేశారన్నార . అనంతరం రినీష్ రెడ్డి మాట్లాడుతూ రాముడిని రాజకీయాల్లోకి మతంలోకి లాగ వద్దన్నారు. ప్రతి సంవత్సరం ప్రతి మహిళలకు లక్ష రూపాయలు ఇస్తామని చదువుకునే విద్యార్థినిలకు కల్పించడం 50 శాతం రిజర్వేషన్ కల్పించడం వంటి పథకాలు కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రకటించడం గొప్ప విషయం అన్నారు. భారీ మెజార్టీతో పట్నం సునీతమ్మను గెలిపించాల్సిందిగా ఆయన కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో పి సి సి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, పుష్ప రెడ్డి , మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళ నాయకురాలు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీశ్రీశ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి కల్యాణం..

### స్వామివారి దీవెనలు ప్రజాలందరిపై ఉండాలి.. వి. జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి, వెలుతురు:** శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని గచ్చిబౌలి డివిజన్ నల్లగండ్ల గ్రామంలోగల శ్రీశ్రీశ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి దేవ స్థానంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్/హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ ఆలయ ధర్మకర్తలు వి.పూజిత జగదీశ్వర్ గౌడ్ అధ్వర్యంలో ఆదివారం శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కల్యాణం విశిష్టత తెలియచేస్తూ ఒగ్గలో,పోతురాజుల విన్యాసాల నడుమ భక్తులు స్వామివారికి బోనాలు సమర్పించారు.స్వామి వారి కల్యాణంలో తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహారాల ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు డాక్టర్.జి.రంజిత్ రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్, ఎంబిసి డెవలప్మెంట్ చైర్మన్ జేరిపేటి జైపాల్ , తెలంగాణ సోషల్ మీడియా చైర్మన్ మన్నే సతీష్ ముఖ్య అతిధులుగా పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, ప్రజలు, మహిళలు, భారీ సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

## యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దర్శించుకున్న ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు చిట్టి గిద్ద కిష్టయ్య

**నవాబుపేట్ (వెలుతురు న్యూస్ న్యూస్):**
యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామిని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు చిట్టీగిద్ద కృష్ణయ్య వారిదంపతులు దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించుకున్న దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండల్ లింగంపల్లి గ్రామం నుండి యాదాద్రి కి చేరుకున్న ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు దంపతులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మోడీ గారికి ప్రత్యేక పూజలు గురించి ప్రజల శ్రేయస్సు గురించి వారి దంపతులు వేడుకున్నారు. అలాగే స్వామి వారికి తలంబ్రాలు, పట్టు వస్త్రాలు..



ఈ నేపథ్యంలో యాదాద్రి లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న దంపతులు అమ్మవార్లకు పట్టు వస్త్రాలు, తలంబ్రాలను సమర్పించారు.

## అక్రమ మద్యం అమ్మకాలపై స్పెషల్ టాస్కోఫోర్స్ పోలీసుల దాడులు

### సుమారు 22.21 లీటర్ల అక్రమ మద్యం సీజ్

**జహీరాబాద్, 07 ఏప్రిల్, వెలుతురు :**
సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఐ.పి.యస్ ఆదేశానుప్రకారం ఏర్పాటు చేయబడిన టాస్క్ ఫోర్స్ పోలీసులు బృందాలు జిల్లాలో జరుగుతున్న వివిధ రకాల అసాంఘీక, చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలను అరికట్టేందుకు విస్తృత స్థాయిలో దాడులు



నిర్వహించారు. కోహిర్ మండలం లోని పీచర్యగడి గ్రామానికి చెందిన కొనింటి సురేష్ తండ్రి రాచయ్య, వయస్సు: 31 సంవత్సరాలు కిరాణం దుకాణంలో ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ ఆదాయనికి గండి కొడుతూ తన కిరాణం షాపులో అక్రమంగా మద్యం విక్రయిస్తూ, అధిక ధరకు అమ్ముతున్నాడనే నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి 16.720 లీటర్ల వివిధ రకాల మద్యం స్వాధీనం చేసుకొని నిందితునితో సహ తదుపరి విచారణకై కోహిర్ పోలీసు స్టేషన్ కు తరలించారు.

## నిరుపేద కుటుంబాలకు ఆర్ధిక సహాయం అందించిన కాంగ్రేస్ నాయకులు ఫార్మర్ ఫ్రస్ట్ ఫౌండేషన్ చైర్మన్ చక్రధర్ గౌడ్

**సిద్ధిపేట టౌన్, వెలుతురు ఏప్రిల్07:**
సిద్ధిపేట పట్టణం ఇందిరమ్మ కాలనీ లోని ఒక నిరుపేద కుటుంబానికి చెందిన చేపూరి వెంకటేశం గౌడ్ (రిపోర్టర్) ఆదివారం రోజున అనారోగ్య కారణంగా



మరణించగ విషయం తెలిసుకున్న చక్రదర్ గౌడ్ ఆ కుటుంబానికి ప్రగాడ సానుబుతి తెలిపి 10000 రూపాయిల అర్ధిక సహాయం అందించారు
సిద్ధిపేట పట్టణం అంబేద్కర్ నగర్ కాలనీలోని ఒక నిరుపేద కుటుంబానికి చెందిన గ్యదరి రంజిత్ %ం/శీ% భద్రయ్య ఆదివారం రోజున అనారోగ్య కారణంగా మరణించగ వీరి కుటుంబానికి 15000 రూపాయిల అర్ధిక సహాయం అందించారు అధైర్య పడకండి అండగా నేను ఉంటా అని పోన్ ద్వారా ఆయ కుటుంబాలకు ప్రగాడ సానుబుతి తెలిపారు ఈ కార్యక్రమంలో చక్రధర్ గౌడ్ యువసేన నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫార్మర్ ఫ్రస్ట్ ఫౌండేషన్ సభ్యులు కాలని వాసులు తదితులున్నారు.



# బీబీ పాటిల్ సమక్షంలో జహీరాబాద్‌లో భారీ చేరికలు

### మోడీని బలపరుద్దాం
### బీబీ పాటిల్‌ను గెలిపిద్దాం
### ఇంటింటి ప్రచారంలో బీబీ పాటిల్ కు మంగళ హారతులతో స్వాగతం
### కార్యకర్తల్లో నూతన ఉత్తేజం నింపిన ఎంపీ
### ప్రజా గొంతుకను గెలిపించుకుందాం : ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి

**జహీరాబాద్, 07 ఏప్రిల్ వెలుతురు :**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ లో బిజెపి ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ ప్రచారం ఊపందుకుంది. ఆయన చేపట్టిన ప్రచారం కార్యకర్తల్లో నూతన ఉత్తేజని నింపింది. అంతకుముందు జహీరాబాద్ పట్టణం మహీంద్రా కాలనీ లో ఇస్కాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన హరినామ నగర సంకీర్తన కార్యక్రమంలో ఎంపి బీబీ పాటిల్ పాల్గొన్నారు. అనంతరం వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వాదం తీసుకొని భగవత్ గీత ఆలాపన సంకీర్తన ప్రవచనం కార్యక్రమం పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని శాంతినగర్ కాలనీలో మార్నింగ్ వాకింగ్‌లో పాల్గొన్న ఎంపి బీబీ పాటిల్ ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ ప్రచారం కు ప్రజలు అడుగడుగున నీరాజనం పలికారు. మహిళలు హారతులతో స్వాగతం పలుకుతూ బిబి పాటిల్ ను స్థానికులు ఘనంగా సన్మానించారు. అనంతరం బీజేపీ కార్యాలయంలో జహిరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం మండలాల ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే వెంకట



రమణ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీబీ పాటిల్ మాట్లాడుతూ దేశంలో మూడవ సారి బీజేపీ ప్రభుత్వం రాబోతుందని, ఈ సారి జహీరాబాద్‌ను మరింత అభివృద్ధి చెందాలంటే భారీ మెజారిటీతో తనను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పాలన అంటేనే అవినీతి అని బిజెపి తోనే దేశ అభివృద్ధి సాధ్యం అని తెలిపారు. ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా గొంతుక బీబీ పాటిల్‌ను భారీ మెజారిటీతో గెలిపించి జహీరాబాద్



పార్లమెంట్ సీటును మోడీకి బహుమతిగా ఇద్దామని అన్నారు. బీబీ పాటిల్ సమక్షంలో నియోజకవర్గంలో వివిధ మండలాలకు చెందిన 300 మంది బీబీ పాటిల్ సమక్షంలో బీజేపీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

### ఆహ్వానం పత్రికను ఆవిష్కరించిన ఎంపీ

శత రుద్రాభిషేకం పూర్వక సహస్రకుంభాభిషేకం, మహా పాదపూజ మహోత్సవ శుభ ఆహ్వానం పత్రికను ఎంపీ బీబీ పాటిల్ ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, హనుమంత్, బద్దం మహిపాల్ రెడ్డి, ఉమాకాంత్ పాటిల్, బిజెపి నాయకులు రవి కుమార్ గౌడ్, గోదావరి అంజి రెడ్డి, జనార్ధన్ రెడ్డి, సతీష్ కుమార్, బీజేపీ ముఖ్యనాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# నన్ను ఎంపీగా గెలిపించండి

### పేద విద్యార్థుల కోసం 100 కోట్లతో పివిఆర్ ట్రస్ట్ ఏర్పాటు చేస్తాను
### మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి
### 9 ఏళ్లుగా పోని కరెంట్ నేడు కాంగ్రేస్ రాగానే ఎందుకు పోతుంది..
### నంగునూర్ అంటేనే నమ్మకం

**నంగునూర్ మండలం, వెలుతురు ఏప్రిల్07:**
సిద్దిపేట జిల్లా నంగునూర్ మండలంలోని సిద్దన్నపేటలో జరిగిన మండల స్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతున్నా బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి కలెక్టర్ గా ఖ్యాతి ఇచ్చారు ఎంపీగా ఆశీర్వదించంఢి

100 కోట్ల తో ఏర్పాటు చేసి యువతకు మేలు చేస్తా 9 ఏళ్లుగా పోని కరెంట్ నేడు కాంగ్రేస్ రాగానే ఎందుకు పోతుందని మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాజీ కలెక్టర్ ఎమ్మెల్సీ పి వెంకట్రామరెడ్డి ప్రశ్నించారు నంగునూర్ మండలంలోని సిద్దన్నపేటలో జరిగిన మండల స్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ రావడంతో నే కరెంట్ పోతుందని కరువు వొచ్చిందని కేసీఆర్ పాలన కావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. కలెక్టర్‌గా ఖ్యాతి ఇచ్చిన ఈ గడ్డే నాకు రాజకీయ జీవితం కూడా ఇవ్వాలని కోరారు నేను మీ జిల్లా కలెక్టర్ గా జాయింట్ కలెక్టర్ గా ఇక్కడ పనిచేయడం జరిగిందని పేర్కొన్నారు


పార్లమెంటులో ఒక మాజీ కలెక్టర్‌గా మెదక్ ఎంపీగా అడుగు పెట్టె అవకాశం లభిస్తుండటం నా అదృష్ట మన్నారు పరిపాలనా అనుభవంతో మీ సమస్యల పరిష్కారం కోసం సులువవుతుందన్నారు. కలెక్టర్‌గా పనిచేసే సమయంలో నా దగ్గరికి వొచ్చే వాళ్లలో నా తోబుట్టువులను చూశానని బాధ్యతతో పనిచేయడం జరిగిందన్నారు..

మాయ మాటలు రావు.. మోసం చేయలేదు

నేను ఎప్పుడు కూడా అబద్ధం ఆడనని నిజమే చెబుతున్నానని ఆయన పేర్కొన్నారు. నేను గతంలో ఎడ్లు ఇస్తానని బండ్లు ఇస్తానని మోసం చేసి ఎమ్మెల్యే గా ఎన్నికై మోసం చేయలేదన్నారు అలాగే మొన్న ఎన్నికల్లో చిత్తుగా ఒడిపోలేదని రఘునందన్ రావును చమత్కరించారు..

అటెండర్ కోసం వెంకటేశ్వర స్వామికి తలనీలాలు ఇచ్చా

నేను కలెక్టర్ గా ఉన్నప్పుడు బాబు అనే యువకుడు నా బంగ్లాలో పనిచేసేవాడు 5 ఏళ్ళు నాతో ఉంటూ ప్రేమగా



మెదిలేవాడు నేను కలెక్టర్ గా రాజీనామా చేసిన తర్వాత గత ఏడాది మార్చి 2న బాబు కు రోడ్డు ప్రమాదం జరిగిందన్నారు బాబు ఆరోగ్యం కోసం రూ 58 లక్షలు ఖర్చు చేశామని బాబు బాగు అయిన తర్వాత వెంకటేశ్వర స్వామికి తలనీలాలు ఇచ్చి మొక్కు తీర్చుకోవడం జరిగిందని గుర్తు చేశారు..

బీద మహిళను ఒడ్డున చేర్చా అలాగే సిద్దిపేట పట్టణానికి చెందిన నిరుపేద మహిళ తన పేదరికం తాళ లేక ఆత్మహత్యాయే ధిక్కని రోధించగా వెళ్లి విచారించి అప్పులు తీర్చడం తో పాటు బట్టల షాప్ ఏర్పాటు చేసి ఆదుకోవడం జరిగిందని కుమార్తె లకు చదువులు చెప్పించడం జరిగిందన్నారు ఇల్లు లేక పోవడంతో హరీశ్ రావు దృష్టికి తీసుకెళ్లి డబుల్ బెడ్రూం ఇల్లు మంజూరు చేయడం జరిగిందన్నారు బద్ది పడగలో సైతం మిషన్ భగీరథ పనులు జరుగుతుండగా పరిశీలనకు వెళ్లగా ఇద్దరు అనాధ బాలికల గురుంచి నా దృష్టికి తీసుకెళ్లగా అప్పటికప్పుడు తలా లక్ష డిపాజిట్ చేయడం జరిగిందన్నారు ట్రస్టు ద్వారా యువతకు అండగా నిలుస్తా

నాకు డబ్బు మీద యావ లేదని పేద ప్రజల సేవ మీదనే నా దృష్టి ఉందన్నారు నేను చేసే సేవ నా తర్వాత కూడా 50 ఏళ్ళు నా పేరు నిలిచి ఉండేలా అన్నదే నా ధ్యేయం అన్నారు మాది రాష్ట్రంలోనే అతిపెద్ద ఉమ్మడి కుటుంబమని 30 మంది ఒక్క చోటనే ఉంటామని ఒక్క దగ్గరే తింటామని తెలిపారు

ఎంపీ గానే కాకుండా నా ఉమ్మడి కుటుంబ సభ్యుల సహకారంతో 100 కోట్ల తో ట్రస్ట్ ఏర్పాటు చేసి మీకు అండగా ఉంటామన్నారు యువతీ, యువకులకు కోచింగ్ కేంద్రాలు వృత్తి శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి తర్వాత జాబ్ మేళా వేసి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు మహిళలకు సైతం కుట్టు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి అండగా నిలుస్తామన్నారు నాలాగా పోటీ పరీక్షల్లో విజయం సాధించేలా వారిని తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు యువత చెడు దారిలో పడకుండా సరైన దారిలో నడిచేలా చూస్తామన్నారు బీఆర్ఎస్ పార్టీ కోసం ఎంతో మంది ఖరుడు గట్టిన కార్యకర్తలు పనిచేస్తున్నారని ఎంతో పేదరికంలో ఉన్నారని వారిని ఆదుకోవడం జరుగుతుందన్నారు

బీఆర్ఎస్ కార్యకర్తలు నిరుపేదల కోసం 7 నియోజకవర్గంలలో ఫంక్షన్ హాళ్లు నిర్మించి కేవలం ఒక్క రూపాయి తో వారికి అందిస్తామన్నారు నా మాట గా ఇంటింటికి చెప్పండి వెంకట్రామరెడ్డి ట్రస్టు ఏర్పాటు చేసి ఆదుకుంటాడని కారు గుర్తుకె ఓటు వేసి గెలిపించాలని తెలుపాలన్నారు నంగునూర్ మండలం నాకు భారీ ఆధిక్యత ఇవ్వడం ఖాయమని ఎంపీ గా గెలవడం ఖాయమన్నారు. పెద్ద ఎత్తున తరలి వొచ్చిన గులాబీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి తడిసిన ఉమా వెంకటరెడ్డి మాజీ ఎంపీపీ జాబా శ్రీకాంత్ రెడ్డి అయిల్ ఫామ్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి పిఎసిఎస్ చైర్మన్లు కోల రమేష్ గౌడ్ మహిపాల్ రెడ్డి పార్టీ మండల అధ్యక్షులు అనగొని లింగం గౌడ్ ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్‌లో మాజీ మంత్రి స్వర్గీయ మెహమ్మద్ ఫరీదోద్దీన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్

### మాజీ సీఎం కేసీఆర్ చొరవతో రాష్ట్రంలో ఇఫ్తార్ విందులు పెరిగాయి
### తెలంగాణా అంటేనే గంగ-జాముమ కి ప్రతీక
### ఇస్లాంలో పవిత్ర రంజాన్ మాసంకి ఒక ప్రతేక్క స్థానం ఉంది
### రంజాన్ మాసంలోనే పవిత్ర ఖురాన్ ను అల్లాహ మానవ జాతి కొరకు అంకితం చేసారు
### తెలంగాణా రాష్ట మాజీ హెూమ్ మినిస్టర్ మహమ్మద్ మహాముద్ అలీ

**జహీరాబాద్, 07 ఏప్రిల్, వెలుతురు :**
మాజీ మంత్రి తనయుడు తెలంగాణా రాష్ట్ర మాజీ టి ఎస్ ఐ డి సి చైర్మన్ మహమ్మద్ తన్వీర్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ పార్టీలో ముఖ్య అతిధులుగా తెలంగాణా రాష్ట్ర మాజీ హెూమ్ మినిస్టర్ మహమ్మద్ మహాముద్ అలీ, జహీరాబాద్ శాసనసభ్యులు కే. మాణిక్ రావు, బి ఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్, మజీ రాష్ట్ర కార్పొరేషన్ ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ నరోత్తం , డీసీఎంస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, నియోజకవర్గం సమన్వయ కర్త దేవి ప్రసాద్, మాజీ మార్కెట్ ఛైర్మనలు, మాజీ ఆత్మ ఛైర్మన్ లు, మండల పార్టీ అధ్యక్షులు మరియు కులాలకు అతితంగా వేలాదిగా ప్రజలు పాల్గొన్నారు. విందులో పాల్గొన్న మహమూద్ అలీ? ముస్లిం సోదరులకు ఫలాలు తినిపించి, వారి ఆతిథ్యాన్ని స్వీకరించారు. ఈ సందర్బంగా రాష్ట్ర మాజీ హెూమ్ మినిస్టర్ మాట్లాడుతూ తెలంగాణా అంటేనే గంగ-జాముమ కి ప్రతీక అని దీనికి నిదర్శనమే కెసిఆర్ గారి 9 ఏండ్ల సూపరిపాలన అని అన్నారు. ఇస్లాంలో పవిత్ర రంజాన్ మాసం కి ఒక ప్రతేక్క స్థానం ఉన్నది ఈ మాసంలోనే పవిత్ర ఖురాన్ ను అల్లాహ మానవ జాతి కొరకు అంకితం చేసారు అని అన్నారు. రంజాన్ మాసంలో ఈ ఇఫ్తార్ పార్టీ లో కులామతాలకు అతీతంగా అందరు పాల్గొంటారు అని అన్నారు. ఈ ఇఫ్తార్ పార్టీను తెలంగాణా జాతిపిత కెసిఆర్ మొట్టమొదటిసారి 1983లోనే సిద్ధిపేటలో నిర్వహించి తెలంగాణా





అంటే గంగ జామునకి మారుపేరు అని నిరూపించారు అని గుర్తు చేసారు. తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తరువాత కెసిఆర్ హయాంలో 9 సంవత్సరాలు ప్రతీ నియోజకవర్గంలో ప్రభుత్వం తరపున ఈ ఇఫ్తార్ పార్టీలు నిర్వహించి పేద ముస్లిమ్స్ లకు రంజాన్ కానుకలు ఇచ్చేవారు అని గుర్తు చేసారు. ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణా ప్రజాలకు మోసపురితా వాగ్దానాలు చేసి రాష్ట్ర ప్రజాలకు మోసం చేసింది అని అన్నారు.



కెసిఆర్ ప్రభుత్వంలో అన్ని కులాలకు సమానంగా చూసారు అని ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ కాబినెట్ లో ఒక్క ముస్లిం కూడా చోటు కల్పించకపోవడం చాలా బాధాకరం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసపురితా వాగ్దానాలు చేసి అన్ని వర్గాల వారికీ మోసం చేసింది అని అన్నారు.

రానున్న ఎంపీ ఎలక్షన్‌లో తెలంగాణా ప్రజలు కాంగ్రెస్ మరియు బీజేపీ లను తాగిన గుణపాఠం చెబుతారు అని మాజీ మంత్రి అన్నారు.

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన బి ఆర్ ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ మంత్రి డాక్టర్ ఏ.చంద్రశేఖర్

**జహీరాబాద్, 07 ఏప్రిల్, వెలుతురు:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని భారత్ నగర్ లో ఐ ఎన్ టి యు సి కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఖదీర్ అధ్వర్యంలో రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసారు. ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమానికి డాక్టర్ ఏ.చంద్రశేఖర్ హాజరై ముస్లిం సోదరులకు ఫలహారాలు అందించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు



తెలిపారు. పవిత్ర మాసం లో అందరికీ మంచి జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రంజాన్ మాసాన్ని భక్తి శ్రద్ధలతో ఆచరిస్తున్న ముస్లిం సోదరులకు అభినందనలు తెలిపారు. కుల మతాలకు అతీతంగా అందరూ సోదర భావంతో మెలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వివిధ మండలల అధ్యక్షులు, మక్సుద్, శ్రీనివాస్ రెడ్డి, నర్సింహ రెడ్డి, రామలింగారెడ్డి, బ్లాక్ ప్రెసిడెంట్ లు అర్షద్ అలీ, సమెల్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com